السنّة النبوية وعلومها
www.sunnah.global

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాతో , «నాకు చదివి వినిపించు

అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్ ’ఊద్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాతో , «నాకు చదివి వినిపించు » అన్నారు . నేను , “ఓ రసూలుల్లాహ్ ! నేను మీకు చదివి వినిపించాలా , ఇది మీపైనే కదా అవతరించింది ?” అని అన్నాను . ఆయన, «అవును» అన్నారు . అప్పుడు నేను 'అన్నిసా ' సూరహ్ పారాయణం చేస్తూ, ఈ వాక్యం దగ్గరికి చేరుకున్నాను : {మేము ప్రతి సమాజం నుండి ఒక సాక్షిని తెచ్చి , నిన్ను వారందరిపై సాక్షిగా నిలబెట్టినప్పుడు వీరి పరిస్థితి ఏమిటి ?} [అన్నిసా : 41], అప్పుడు ఆయన, «ఇక చాలు» అన్నారు . నేను ఆయన వైపు తిరిగి చూస్తే , ఆయన కళ్ళ నుండి ఏకధాటిగా కన్నీళ్ళు ప్రవహిస్తున్నాయి .

[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లాహ్ ఇబ్న్ మసూద్ రదియల్లాహు అన్హును ఖుర్ఆన్ నుండి కొంత భాగం చదివి వినిపించమని కోరారు . దానికి అతను , “ఓ రసూలుల్లాహ్ ! ఖుర్ఆన్ మీపైనే కదా అవతరించింది కదా ! అలాంటప్పుడు నేను మీకు ఖుర్ఆన్ చదివి వినిపించటమేమిటి ?” అన్నారు . దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం , “నాకు ఇతరుల నుండి ఖుర్ఆన్ పారాయణం వినాలనిపిస్తోంది ” అని అన్నారు . అప్పుడు అతను 'అన్నిసా ' సూరహ్ లోని ఈ ఆయతు నుండి పారాయణం మొదలుపెట్టారు. అలా అతను పారాయణం చేస్తూ, సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క ఈ వాక్కుకు చేరుకున్నప్పుడు : {فَكَيْفَ إِذَا جِئْنَا مِنْ كُلِّ أُمَّةٍ بِشَهِيدٍ، وَجِئْنَا بِكَ عَلَى هَؤُلَاءِ شَهِيدًا}. అంటే, "నీవు నీ ప్రభువు సందేశాన్ని వారికి చేరవేశావని నీ సమాజంపై నిన్ను సాక్షిగా మేము నిలబెట్టినప్పుడు , నీ పరిస్థితి మరియు నీ సమాజం పరిస్థితి ఏమవుతుంది ?" ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం , 'ఇక పారాయణం ఆపు' అని అన్నారు . ఇబ్నె మసూద్ రదియల్లాహు అన్హు ఇలా అన్నారు : నేను ఆయన వైపు తిరిగి చూడగా , ఆ పరిస్థితి యొక్క భయంతో మరియు తన సమాజంపై గల కరుణతో ఆయన కళ్ళ నుండి కన్నీటి ధారలు ప్రవహిస్తున్నాయి .

https://sunnah.global/hadeeth/te/show/3571

النجاة الخيرية
ALNAJAT CHARITY
لجنة الدعوة الإلكترونية
EDC E-Da'wah Committee